Regd No. $\frac{H\ 40}{M\ 381}$

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

102514

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ [illegible] చిత్రభాను కార్తీక బ॥ ౧౮ (3-3-౧౩౫౨ఫ.) సోమవారము ● సంచిక ౫౯

ట్యూనిసియాలో బ్రిటిషు విజయములు

బర్మా ఇండియాల సరిహద్దులో సంఘర్షణలు

[illegible]

ఇండియా, బర్మాల సరిహద్దు

[illegible]

బర్మా

[illegible]

చైనా

[illegible]

పసిఫిక్ ప్రాంతము

[illegible]

అల్యూషియన్ దీవులు

[illegible]

జపానీయులకు నష్టాలు

[illegible]

లిబియా

[illegible]

ఫ్రెంచిసోమాలీలాండు

[illegible]

ట్యూనీసియా

[illegible]

డాకారు

[illegible]

టూలాను

[illegible]

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర కార్తీక బ॥ ౧౮ సోమవారము

విద్యామహాసభ

హైదరాబాదు రాష్ట్రములో రెండువిద్యాసభలున్నవి. ఒకటి హైద్రాబాదు విద్యామహాసభ రెండవది హైద్రాబాదు ప్రజావిద్యామహాసభ. కావున పాఠకులు ఈ రెంటినిఒకటిగా దలచి పొరపాటు పడగూడదు. ఈ రెంటిలో దృక్పథము భిన్నముగా కానవచ్చుచున్నది. మొదటిదానిలో ప్రభుత్వాధికారులు పాల్గొనుచున్నారు. రెండవదానిలో ప్రజలు పాల్గొనుచున్నారు- మొదటిది ప్రభుత్వ విద్యావిధానమును సాధారణముగా సమర్థించుచుండును. రెండవది ప్రజల దృష్టిలో కావలసినమార్పులును సూచించి ముఖ్యముగా ప్రభుత్వమువారు ముల్కీ-భాషలపై చూపు నిరాదరణమును ఖండించుచుండును. ఇట్లు భిన్నదృక్పథములు కానవచ్చుచున్నవి. రెండువారాలక్రిందట గుల్బర్గాలో మొదటి విభవగు హై. వి. మహాసభ జరిగెను. అధ్యక్షతవహించిన పాయిగా నవాబుగారగు నవాబ్ జహీరుయార్జంగు బహద్దరు-గారు ఇట్లన్నారు.“ఈ మహాసభ సర్కారీ అధికారుల వశములో ఉండువట్టిదని కొందరనుచున్నారు. దీనిలో అందరును చేరవచ్చును.” అని సెలవిచ్చినారు. వీరిట్లన్నను ప్రజలలోనిభావము వెంటనే తొలగిపోదు. సర్కారీ అధికారులప్రాబల్య మిందులో నుండునదిసత్యమే. అందరును దీనిలోచేరవచ్చుననుట కేమిగుర్తు. ప్రజలకు విరివిగా తెలియునట్లు తమ నియమములను వెల్లడించవలెను- ప్రజలిందు శ్రోతలుగా మాత్రమే చేరవలెనా? లేక ఆలోచనసంఘములో చేరవచ్చునా? విరివిగా మహాసభాచర్యలలో పాల్గొనవచ్చునా? ఇవన్నియు విశదపరచి ప్రజ లిందుచేరుటకు అవకాశాలు కల్పించవలెను. అట్లుచేయనంతవరకు దానిని అధికారుల సొమ్మనుఅని అనకతప్పదు- దీనివలన ప్రజలకేమి ప్రయోజనము. కొందరు విద్యార్థులకు ఉపకారవేతనా లిచ్చి పోషించుచున్నామనుచున్నారు. కాని ఆ విద్యార్థులెవ్వరో? వారు అన్ని మతములవారా? లేక బహుళసంఖ్యాక లోకమతమువారా?అను అనుమానాలు ప్రజలలో కలుగనట్లుగా స్పష్టముచేయవలసియుండును, ఇట్లనుట యెందుకనగా గత మహాసభ లోనివేదికలో ఉపకారవేతనముపొందుచున్న విద్యార్థులపేరులనుసూచింతమనిన, విద్యార్థులది తమకొకవిధముగా అవమానకరమని తలతురు, అను భావమువచ్చునట్లుగా వ్రాసియుండిరి.ఇదేవో అన్యులు ఉద్దేశముకల్పించునట్టిదని ప్రజలకనుమానము కలిగించుచున్నది. మొత్తానికి చెప్పలేనేము ప్రజలలో ఈ మహాసభకు పలుకుబడిలేదు. ఈమహాసభ వారుప్రజలనుదీనిలోనికితీసుకొనవలెనను తహతహ చూపించినట్లు ప్రజలెరుగరు. ప్రజలకిది యుపయోగకారిగా కానరాలేదు.ప్రజల దృక్పథానికి విరుద్ధముగా సాగింపబడు ఉద్యమాలు జనసామాన్యానికిలాభకారి కానేరవని యందరును నెరుగుదురు.

ఈకాన్ఫరెన్సు ౩౦ వండ్లనుండి పని చేయుచున్నది. ఏటేట సభజరుగవలెను. ఆలెక్కప్రకారము ఇప్పుడు ౩౦ వ సభ జరుగవలసియుండెను. కాని ఇప్పుడు ౧౮ వ సభజరిగినది. ఈ మహాసభకు గస్తి నిషాన్ ౫౩ కాని దానివారసులగుత్యాతి గస్తీకాని, అడ్డమురాలేదుకదా! ఈ మహాసభకు అధ్యక్షులు ఈ రాష్ట్రము వారుదొరకకపోయినారా? వారుగొల్లలుగా అధికారులలో నవాబులలో నేఉన్నారుకదా? ఏమైనాదీనికి ద్రవ్యాభావమా? ద్రవ్యమును బాగావసూలుచేసి పేరుబయటపెట్టనీయని విద్యార్థుల కెందరికో ద్రవ్యసహాయము చేయుచుండగావారికి ద్రవ్యములేదనుట అపచారమగును- మరెందుకీ అలసత? ఈలోపము ప్రజా విద్యా మహాసభ వారికిని బాగా ఒంటబట్టి యున్నది.

అధ్యక్షతవహించిన నవాబుగారు ఇచ్చిన అధ్యక్షోపన్యాసములోని భావములుచాలా ఉత్తమములుగానున్నవి- మనము ఎన్నియో మహాసభల అధ్యక్షోపన్యాసములను పట్టభద్రులకిచ్చు స్నాతకోపన్యాసములను వినివినివేసారియున్నాము- అట్టి యుత్తమోపన్యాసముల కీనవాబుగారి యుపన్యాసమేమాత్రమును తీసిపోదు- వీరు రాష్ట్ర విద్యావిధానమును చక్కగా గ్రహించినారు. వీరి భావములన్నింటితో మేమేకీభవించుచున్నాము- కాని రెండు మూడు విషయములలో మాత్రమే మాకును వారికిని భిన్నాభిప్రాయాలున్నవి. ఒకటిఉర్దూవిషయము. ఉర్దూ రాష్ట్రభాషగా నుండుటలో మాకు ఆక్షేపణము లేదు. ఉర్దూవృద్ధిని మేమును గాఢముగా కోరుచున్నాము. హైయర్ సెకండరీ తరగతుల నుండి ఉర్దూలో విద్య ప్రధానముగా నుండుటకుకూడా మేమువ్యతిరేకించము. కచ్చేరీలలో వీలైనంతవరకు ఉర్దూలో వ్యవహారములుండుటను కూడా ఆక్షేపించము. కాని మేముకోరునదేమన ఉర్దూ వలెనే ముల్కీ-భాషలకును స్థాన ముండవలెను. బ్రిటిషిండియాలో ఇప్పుడు ఇంగ్లీషు కెంతస్థానమున్నదో అంతస్థానము ఉర్దూకుండుటను మేము కోరుదుము. బ్రిటిషిండియాలో జిల్లాభాషల కేస్థానమున్నదో ఆస్థానము మా జిల్లాభాషలకును కచ్చేరీలలో నుండవలెనని కోరుదుము. బ్రిటిషిండియాలో ఏవిధానమునకు వీలుకలిగినదో అట్టి విధానమునకు ఈ రాష్ట్రములో వీలుకలుగజాలదా? ఇదే ప్రజాబాహుళ్యము కోరే చిన్న కోరిక. రెండవది నవాబుగారు సంస్థానాలు పాయిగాలు జాగీర్లు విద్యా విషయములో బాగానే శ్రద్ధ తీసుకొనుచున్నారని వాదించిన దానిని మే మొప్పుకొనము. జాగీర్దారు విద్యావిషయములో శ్రద్ధతీసుకొనలేదని మేమనేదిపమిటి- ఈమధ్యనాలుగైదేండ్లనుండి ప్రకటింపబడుచున్న ప్రభుత్వనివేదికలను తిరుగవేసిన అందీవిషయము స్పష్టమగుచున్నదికదా! ప్రజలును ఇదేమాట అన్నారు. ప్రభుత్వము వారును ఇదేమాట అనుచున్నారు. ఇక జాగీర్దారు తమ పక్షముగా తాము విద్యావిషయాలలో మంచిశ్రద్ధ తీసుకొనుచున్నామని ఉత్తుత్త మాటలంటే ఎవరు నమ్మగలారు. పాయిగాలు జాగీర్లలో మకుటాయమానమైనట్టివి. అవి అన్నిటికంటె పెద్ద జాగీరులు. మహాసభ కధ్యక్షత వహించిన నవాబు జహీర్ యార్జంగు గారి పాయిగాను ఉస్మాన్ జాహీ పాయిగా అందురు. ఈ పాయిగాకు ఏటేట ౨౫ లక్షల ఆదాయము ఉన్నది.

ఈఆదాయమునుంచి విద్యకై వ్యయముచేసినట్లు కానరాదు- ఇదే పాయిగాలో లోకలుఫండు పేరమాత్రమే ౧.౨౦ వేలవరకున్ఉటవసూలగుచున్నది-దాని లోనుండి౧౩౪౯ఫసలీలెక్కలప్రకారము విద్యఅనుపద్దుపై ౨౫వేలుమాత్రము వ్యయము చేసినట్లు తెలియవచ్చుచున్నది- మరియిప్పుడెంతవ్యయము చేయుచున్నారో మాకు తెలియదు. విశేషమైతే ౩౦ వేలు వ్యయముచేయుచున్నారనవచ్చును- లోకల్ ఫండు ౧.౨౦వేలలో ౩౦ వేలువ్యయముచేయుట ఒకలెక్క-కాదు- అందులోప్రజలవిద్యకై యెంతవ్యయము చేయుచున్నారో తెలియదు- ఇంతటి గొప్పపాయగాలో ఒక్క హైస్కూలు కూడలేదు- కొంతకాలమువరకు నవాబుగారి సొంతగ్రంథాలయముపై ఈవిద్యావ్యయమునుండియే గ్రంథాలు తెప్పించుచూ వ్యయముచేసిరి- ఈనవాబుగారి పాయిగాలో మిడిల్‌స్కూళ్లలో పంతుళ్ళకు నెలకు ౮ నుండి ౧౫ రూ॥వరకు జీతాలిచ్చుచున్నారు- తమపాయిగా లో విద్యాస్థితి బాగా లేదని నవాబుగారే గ్రహించినట్లున్నది- అందుచేతనే నారిటీవల మూడునంవత్సరాలలో ౧౬౦ క్రొత్త బళ్లు స్థాపించినామని తెలుపుకొన్నారు- కాని యీబళ్ళపై ఎంతవ్యయముచేయుచున్నారో తెలుపలేదు విద్యాసభాధ్యక్షతవహించిన నవాబుగారి జాగీర్లలోనే యీస్థితి యుండగా యితర జాగీర్ల ముచ్చటను గురించి చర్చించకుండా ఉంటేనే బాగా ఉంటుంది-

నవాబుగారు ఆర్థికాభివృద్ధిని గురించి వృత్తివిద్యను గురించి పరిశ్రమలనుగురించి చాలా చక్కని సమాలోచన చేసియున్నారు- అది మరొకమారు చర్చింపబడును.

హైద్రాబాదుమార్కెట్ కానూనుప్రకారం పర్భణీపట్టణములో మార్కెట్ కానూనుయొక్క ముందు పట్టణముచుట్టు [illegible] మైళ్ళదూరపు పరిధి వర్తించును.

కొప్పల్ లో [illegible] అచ్చటి రైతులు [illegible] సాలార్జంగ్ నవాబుగారితో మొరపెట్టుకొనుచున్నారు-

నల్లగొండ సమీపములోనున్న పానగల్లులో బౌద్ధయుగకాలమునాటి వస్తువులు లభ్యమైనవి-

దక్కన్‌క్రానికల్ పత్రిక సికింద్రాబాదు నుండి ౧౫ జనవరినుండి ఇంగ్లీషుదినపత్రికగా ప్రకటింపబడనున్నది-

సర్ అక్బర్ హైదరీగారు మంత్రియైనకాలములో ఇంజనీయరింగుశాఖలో [illegible] ఏర్పాటు చేసియుండిరి- ఇప్పుడు [illegible] పూర్వమునవలె ఒక చీఫ్ ఇంజనీయరుమాత్రమే యుండును- [illegible] మీర్జా గారీపనిని చేసెదరు.

[illegible] ధూమాలు [illegible] ఇయ్యబడెను-

ఆదిలాబాదుజిల్లాలోను గంగాఖేడులోను [illegible] పంటలు చెడిపోయినవనియు [illegible] రైతులు మొరపెట్టుకొనుచున్నారు. [illegible] పరీక్షించి [illegible] తెలియుచున్నది-

భూకాపుమంత్రిగారు గ్రిగ్సన్ గారు గతవారము [illegible] పరీక్షించిరి-

స్ఫోటకము (అమ్మ) [illegible] హైద్రాబాదునగరములోనివారు [illegible] వైద్యశాఖవారు [illegible] వైద్యాలయములలో ఉచితముగా టీకాలు వేయుదురు.

వెఱ్ఱివేంగళప్ప కవిలె

యుద్ధసమాప్తికి యజ్ఞం!

దక్కన్‌క్రానికల్ పత్రికలో ఇట్లువ్రాసినారు- ఢిల్లీలో పండిత్ ధరమ్‌దేవ్ శాస్త్రిగారు “సంపత్తి స్వాహాకారము” “అతిరుద్రము”లు, చేయించి యుద్ధసమాప్తికనుకూలముగా [illegible] యజ్ఞమాచేయు ఏర్పాట్లు చేయుచున్నారు. [illegible] ౧౦౦౦౦౦ రూపాయిలు ఖర్చు పట్టును.”

[illegible] ఇప్పుడు మన [illegible] యుద్ధం [illegible] అరబీ [illegible]

[illegible] హిట్లరు [illegible] స్పష్టమై పోతుంది- [illegible]

అరబీదొంగ కాళిదాసు!

కాళిదాసు వ్రాసిన శాకుంతల నాటకములో [illegible] అరబీ [illegible] సర్ [illegible] హైద్రాబాదులోనే [illegible] కాళిదాసుకూడా [illegible]

చిల్లర పొరపాటు

సర్ ఫిరోజ్‌ఖాన్ నూను గారు [illegible] హైద్రాబాదు రాష్ట్రంలో [illegible] (Level headed గా) [illegible] “ఇండియా” [illegible] “ఇంగ్లీషువారు [illegible]” “స్థానీయుద్ధంలో [illegible]”

[illegible] సర్ నూను గారికి [illegible] Anti Hindu [illegible] హైద్రాబాదులో [illegible] చిల్లరతప్పులు [illegible]

ఒక వివాహము

(ఉ-వి)బొంబాయి [illegible].

బొంబాయినగరములోని [illegible] నిజాం రాష్ట్రవాసిని [illegible] రామచంద్రశేషగిరి [illegible] హైద్రాబాదు [illegible]

హైద్రాబాదు [illegible] గారు [illegible] ప్రయత్నము చేయుచున్నారు.

[illegible] హైద్రాబాదు [illegible]

హైద్రాబాదు ప్రభుత్వమువారు ఇప్పుడు [illegible] సిద్ధము చేయుచున్నారు- (ద-న్యూ)

హైద్రాబాదునుండి కొందరు [illegible]

[illegible] నగరాలంకారశాఖాధ్యక్షులుగా [illegible] నియుక్తులైనారు.

[illegible] జిల్లాలలో పర్యటనము చేయుచున్నారు-

బియ్యంపాలిష నిషేధము

[illegible] బియ్యము [illegible] ప్రభుత్వ [illegible] భారతదేశ [illegible] బియ్యము [illegible]

ఆం-ప్ర.

బియ్యపు ఎగుమతికి అనుమతి

[illegible]

భారతదేశములో బియ్యము [illegible] ఎగుమతి [illegible] ప్రభుత్వమువారు [illegible]

(రా-ప్ర)

పోలీసు అధికారులకు దరఖాస్తులు

(స్వ-వి) [illegible]

[illegible]

[illegible] సంపూర్ణముగా [illegible] దరఖాస్తు [illegible]

ఇట్లు,
చిర్రావూరి లక్ష్మీనరసయ్య,
తాలూకా సంఘ కార్యదర్శి

ఖమ్మం తాలూకా ఆంధ్ర మహాసభ

కార్యకారిణీ సమావేశము

ఖమ్మం, [illegible]

[illegible]

సెక్సోనా

సంభోగహీనతకల వయస్సుగలవారైన మునలివారైన "సెక్సోనా" వాడి నచో ఎల్లప్పటికి యౌవనులై పోవును బయటిపూతకు చాలా నిరపాయకరమైన ప్రకృతిసిద్ధమైన మందు-హానికరమైన వస్తువులు [illegible] "సెక్సోనా" సంభోగహీనత, నపుంసకత్వమును పోగొట్టును మరియు అన్ని వయస్సులలో వీర్యవృద్ధిని చేయును- సూర్యకొలది లాభమును పొందినారు

[illegible]

సోల్ ఏజంట్లు—

యర్ బ్రైట్ అండ్ కం

కెమిస్టులు, పరేడు రోడ్డు సికింద్రాబాదు [illegible] హైదరాబాద్-ద

ఆసియా యుద్ధంకంటె ముందుఐరోపా యుద్ధం ముగింపు

చర్చిల్‌గారి రేడియో ఉపన్యాసపు సారాంశము.

లండను, నవంబరు 30

"ఉత్తరాఫ్రికాలో ట్యూనిసియా మాకు పట్టుబడ్డ తర్వాత, ట్యూనిసియానుండి మానిమానములు దక్షిణ ఇటలీలోగల నౌకాశ్రయములను ఆయుధ ఫ్యాక్టరీలను సైనిక ప్రాముఖ్యముగల ఇతర స్థలములను ఊదనట్లుగా ధ్వంసము గావింతుము.

యుద్ధము త్వరలో ముగియునని సూచనలు లేవుగాని ఫలితము యుద్ధముకన్న ఐరోపాలో యుద్ధం ముందుగ ముగియవచ్చును. జర్మనీతో యుద్ధము ముగిసినతర్వాత జపానుతో యుద్ధము సాగించెదము. అట్టిపరిస్థితిలో మాయావత్తు సేనను ఆస్ట్రేలియా న్యూజిలాండుల సహాయార్థము పంపగలము" అని బ్రిటిషుప్రధాని చర్చిలుగారు రేడియో ప్రసంగములో చెప్పిరి. వారి ఉపన్యాసమందు ఈక్రిందివి ముఖ్యభాగములు.

ఇదివరకు మనలోపములవల్ల ఎన్ని ఇక్కట్లకు లోనైనను ఉత్తరాఫ్రికా విజయముతో మనము గట్టెక్కితిమని చెప్పవచ్చును. ఇంకను గొప్ప యుద్ధము జరుగవలసియున్నది-ఇదివరకు సంభవించినట్టి ఇక్కట్లు మరల సంభవింపవు.

ఈజిప్టును స్వాధీనపరచుకొనుటకు హిట్లరు, ముస్సోలినీలు చేసినప్రయత్నములు భగ్నమైనవి. ఇక ఆట్టిభయమును ఎడములేదు-ఈజిప్టునుండి లిబియాలో ముందుకుపోయిన బ్రిటిషు సేనలకు లిబియా పడమటిభాగమును ట్రిపొలిటానియాలో జర్మను ప్రతిఘటనము ఏర్పడవచ్చును-కానిఅందరకు మన కచ్చట విజయమునిశ్చయము.

ఉత్తరాఫ్రికా పడమటిభాగమును మొరాకో అల్జీరియాలను కొన్నిలక్షల బ్రిటిష్ అమెరికను సాయుధసేనలు, దూరస్థలములనుండి, జర్మను జలాంతర్గాముల బెదురులను దాటించి సురక్షితంగా చేర్పగలిగితిమి, ఇదిఅద్భుతకృత్యమని అంగీకరింపక తప్పదు-

ఈసామ్రాజ్యమున నష్టమైన ప్రతి మిత్రమండలి నావకు ఒక శత్రుజలాంతర్గామిని బలిగొంటిమి-తటస్థమైన నావలకన్న రెండింతలు టన్నుల ఫ్రెంచినావలు మొరాకో అల్జీరియాల రేవులలో మిత్రమండలినావలకు లభించెను-

ట్యూనిసియా ట్రిపోలిటానియాలతో, ఉత్తరాఫ్రికా కోస్తాభాగము యావత్తు మా స్వాధీనమగును-

ఉత్తరాఫ్రికా చర్యలవల్ల లాభములు

అందువలన సముద్రముపై ఆఫ్రికాను చుట్టు కొనిరాకపోకలు జరుపవలసిన ఆవశ్యకత తప్పిపోవును-బ్రిటనునుండి సమీప ప్రాచ్యమునకును, ఇండియాకును, ఆచ్చటినుండి బ్రిటనుకును, సామగ్రులు సరాసరి ఉత్తరాఫ్రికామీదుగా దూరమార్గముగా రాగలవు. సముద్రముమీదప్రయాణము చేయవలసిన మిగతదూరము చాలతక్కువ. మనకిప్పుడు వారుచున్న నష్టములెల్ల, వాటికి తోడుగాపోవుచున్న యుద్ధనావలఅవసరము-అనష్టములెల్లను సాయుధమొనరించి వాటిని, వాటితోడుగా నుండిన యుద్ధనావలను శత్రుజలాంతర్గాములను వేటాడుటకువినియోగించవచ్చును-ఇందుచేత ఆలాంతర్గాములు విపరీతముగా ధ్వంసము కాగలవు-

ట్యూనిసియా ఆక్రమణవలన ఇంకొక మహత్తరఫలితము కలుగును-అచ్చటినుండి బయలుదేరి బ్రిటిషు అమెరికను విమానశకటములు దక్షిణ ఇటలీలోని నౌకాశ్రయములు విమానాశ్రయములను అయుధశాలలను పట్టి రూపుమాపగలవు-జర్మనీ తనవిమానసహాయమును భర్తీచేసికొను టకు తనవద్ద విమానములను విర్మించుకొనుటలో బలహీనమైనది. శత్రుదేశములకన్న బ్రిటను అమెరికాలకు గలశక్తిలో ఎన్ని ఎక్కువ విమానములుండునో యావత్ర్పంచమునకు తెలియరాగలదు-

ఇటలీకి హెచ్చరిక

ఇటలీ అటస్థముగానుండియున్నచో శాంతిసౌఖ్యము లనుభవించుచుండెడిది-కాని తేమిచ్చిన సలహాను నిరాకరించి ముస్సోలిని ఇటలీనియుద్ధములో దించెను-(ఫ్రాన్సు జర్మనీలోంగిపోగానే; పడకనుండె ఇటలీ ఫ్రాన్సు వెన్నుపోటుపొడిచెను. బ్రిటనుకూడ అంగ[illegible] పోలిక తంతెను-ఇప్పుడు ఇటలీ[illegible] సామ్రాజ్యమంతయు కోల్పోయి పతితమైనది- ఇప్పుడైనను ఇటలీ మాతో ఒడంబడిక చేసికొన్న కోరుచున్నచో తేకున్న మా బలమును చవిచూడక తప్పదు-

రష్యా విజయము

రష్యాలో గ్రాండు జర్మను సేనలు చాలా దెబ్బ తినెనైనది-ఇప్పుడు అద్భుతశక్తితో ముందుకు పూర్తిగా నాశనముకాగలవు-

ఫ్రెంచినౌకలగతి

మొరాకో అల్జీరియాలను మేము ఆక్రమించు తో ఫ్రెంచి జర్మనీపూర్తిగా ఆక్రమించుకొన్న

వనిమాండి అనుకొంటిని-అట్లేజరిగినది. ఇక ఫ్రెంచి ప్రజలందరు ఏకమైజర్మనీ కెదురుతిరుగుదురు-ఫ్రాన్సు స్వాతంత్ర్యమునకు, ఫ్రెంచివారిఐకమత్యమునకు మున్ముఖ్యతనుమ-టూలానులోని ఫ్రెంచియుద్ధనావలు అల్జీరియాకువచ్చి మాంతో మాతో చేరలేక అయినవారికి ఫ్రెంచినావికదళమును వీటిలో పడకుండ ఆత్మవిధ్వంసమొనరించుకొనుటలో కొంతమేలే-స్వాతంత్ర్య సంపాదనానంతరం ఫ్రాన్సు రాజ్యాంగవిధాన నిర్ణయములో డిగాలుగారి స్వతంత్ర ఫ్రెంచిపక్షము ప్రముఖపాత్ర వహించగలదు-

గర్వ పరిహారము

జర్మని పిడికిలిలో యావత్తు యూరోపు ఇమిడియున్నది-యూరోపులో జయించిన దేశములలో పంటను ఆహారపదార్థములను జర్మనీ ఉపయోగించుకొనునని జర్మనుమంత్రి గోరింగుచెప్పలేచెప్పెను. కాబట్టి జర్మనీని తిండిలేకుండ మాడ్చి లొంగదీయుట సులభముకాదు-జర్మను సైన్యములో అత్యల్పభాగమును మాత్రమే ఇప్పటికి యుద్ధరంగములో ఎదుర్కొంటిమి-జర్మనుజలాంతర్గాముల ఉపద్రవము తగ్గుటకుముందు, ఇంకను హెచ్చగలదు- ఈ ఇబ్బందులను మనము జ్ఞప్తియందుంచుకొనుట మంచిది-

జపానుతో యుద్ధం

జర్మనీతో యుద్ధము ముగిసినతర్వాతజపానుతో యుద్ధము కొనసాగునని నాకు తోచుచున్నది-అట్టిపరిస్థితిలో చైనా ఆస్ట్రేలియా న్యూజిలాండుకు సహాయముగా జపానును ఎదుర్కొనుట నిమిత్తము మా యావత్తు సైన్యమును పంపెదము-

అప్పుడింకను జపానుతో యుద్ధము సాగుచుండగానే, రష్యా అమెరికాలతో కలసి నూతన ప్రపంచ వ్యవస్థయొక్క స్వరూపమును ఒడంబడిక ద్వారా నిర్ణయించుటకుప్రయత్నములు ప్రారంభించి సాగించుచుండగలరు-

జర్మనీ పతనమునకుజపానుపతనమునకు మధ్యకాలకాలవ్యవధి యుండుటవలనమిత్రమండలిలోకమములమధ్య ఐకమత్యము మరింతబలపడును-

గతరెండు మనకు విజయ పరంపరలు చేకూరు సంవత్సరము. మన మెదుర్కొన వలసిన కష్టములుకూడ మెండుగానే యుండును- కాని మన బలమువిశదీకరముగా అభివృద్ధి పొందుచున్నది''

మూషికాహార ప్రచారము

ఫ్రాన్సులో పారిస్‌నగరపు అధికారులుపంది మాంసమునకు పందికొక్కుమాంసమునకు బెను ఎలుకలమాంసము సుంచిదనియు ఆరుకనన ఎలుకలను ఎక్కువగాతినవలెననియు ప్రచారము ప్రారంభించినారు-పారిసు వైద్యపరిషత్తు [ఫ్యాకల్టీ ఆకాడమీఆఫ్ మెడిసిన్]లోఒకసభ్యుడు ఎలుకలరుచిమునకు ఫారసుచేసినాడు. దీనివలన ఎలుకలవలనకలుగుచుండే ఉపద్రవముగూడతొలగిపోవునని ఆవైద్యుడుఆలోచించుచున్నాడట- ఈసంగతిని "హిందూ" పత్రికకు ఒక ప్రత్యేక విలేఖరుడు లండనునుండి పంపినాడు-

---

స్త్రీ పురుషుల దీర్ఘరోగములకు గ్యారంటీచికిత్స

స్త్రీలకు కడుపులోను వెన్నెముకలోను బహిష్టులో నువచ్చేనొప్పి : హిష్టు జారీగాకుండుట స్తనములందాపు: గడ్డ నడుమునొప్పి, కడుపులో గడ్డప్రణములు, తెలుపు,ఎరుపు రక్తస్రావం-గర్భిణీ స్త్రీలకువచ్చే అన్నిరోగములు వాతంచే గర్భాశయంతెలుపలికిజారి మూత్రమార్గములందు ఎరనిగడ్డ వాపు,పోటు ధరకలిసైవిపరీతపు బాధ- తెల్లని చీముకారుట తలచెక్కపోటు మూర్ఛ కాకసామ్ము,హిస్టీరియా,ఊర్రిచూపు ఏమ్ఫుట,నవ్వుట,గుండెలుకొట్టుకొనుట-దమ్ము గర్భిణీ స్త్రీ సుఖముగా ప్రసవించుటకు పురుషులకుమధుమేహము మేహవ్రణములు అంగలాటీలు అసవగండమాల భగంద్రం బుద్ధి. హెర్నియా,క్షయ, ఉబ్బసం. నపుంసకత్వం-యింకొకలినమైన అన్ని దీర్ఘవ్యాధులు, ఎటువంటి డాక్టర్లు ఇంజక్షనులు అపరేషన్లు అక్కరలేకుండా లోపలికి మందులతో గ్యారంటీగా కుదుర్చబడును- రోగవివరములు వ్రాస్తూ జవాబుకు కవరంపవలెను. సంతానంకలుగుటకు, మొగపిల్లలే కలుగుటకు ప్రమాణములు గ్యారంటీచికిత్స చేయుదుము?

డాక్టరు రత్నంఅండ్‌సన్సు మెడికల్‌హాల్ [illegible] తిల్లింగ మలకపేట, హైదరాబాదు-దక్కను.

ప్రత్యేకరక్షణలువద్దు

పార్సీల ప్రకటన

బొంబాయి, నవంబరు ౨౭

బొంబాయి నగరమునందు పార్సీ జాతివారు మిక్కిలి హెచ్చుమంది నివసించుచున్నారు- వీరి నాయకులలో పెరుక బొంబాయిలో అడ్వకేటు జనరలుగాపనిచేసిన డి. ఎన్-బహదూర్జి పెరుక బొంబాయిలో మంత్రిగానుండిన డా॥ ఎం-డి-డి-గిల్డరు డా॥ పి-సి-భారుచా పి-టి-గాంధి జె ఆర్ ఎఫ్-వాడియా గుజరాతీసాహిత్యపరిషత్తు అధ్యక్షులుగు విపి-ఎస్-భర్వాకుగారు మొదలగువారు ముఖ్యులు ఇండియాలో పార్సీలు సంతకముచేసి ఈదిగువకొక ప్రకటనము చేసిరి:-

"ఇటీవల లండనులో పార్లమెంటు ప్రజలసభలో బ్రిటను దేశ ప్రధానమంత్రులలో నొకరైన సి-ఆర్-ఆట్లీగారు భారత స్వాతంత్ర్యమునుగురించి మాట్లాడుచు ఇండియాలోనిక్కుజాతివారు పార్సీజాతివారు,సంస్థానాధిపతులు సంస్థానములప్రజలు మొదలగువారు చాలమంది జనులు-వీరు అల్పసంఖ్యాకవర్గమువారు వేరువేరుగా వసువదలిరి. ఇండియాలో చాలఅధికమైన పలుకుబడికలదు-కనుక భారతదేశ స్వపరిపాలనను గురించి ఆలోచించినపుడు యీతెగలవారినిగురించియూడా బ్రిటిషుప్రభుత్వము వారుఆలోచించక తప్పదు-అని తెలిపిరి-

"ఇండియాలో పార్సీజాతివారి నాయకులలో మిక్కిలిఅధికమగుకీర్తిని బడసిన స్వర్గీయులు దాదాభాయినవరోజీ సర్‌ఫిరోజ్‌షా మెహతా సర్-దిన్షావాచాగార్లు యిదివరకు ఆత్యధికమైన దేశాభిమానముతో భారతదేశ స్వాతంత్ర్యముకొరకు పనిచేసియున్నారు- మేము మొదట భారతీయులము తరువాత పార్సీలము అని వారందరుపష్టముగా తెలిపియున్నారు కావునతమప్పుడుయిండియాలోనున్న పార్సీజాతివారందరును యామహానాయకులపద్ధతినే అనుసరించుచున్నారు-కావునమేము మాకెపార్లమెంటులోనుగాని ప్రత్యేక ప్రాతినిధ్యముండవలెనని యిండియాలోని పార్సీలలో యెవ్వరుగూడ యెన్నడును కోరియుండలేదు-ప్రభుత్వోద్యోగములనిచ్చుటలో పార్సీలనుగురించిప్రత్యేకముగా ఆలోచించవలెననిగూడ మేమెన్నడుకోరియుండలేదు- లండనులో రౌండుటేబిలుసభకు ఆహ్వానింపబడిన మాప్రతినిధులందరు ఆసభలో నిటులే స్పష్టముగా తెలిపియున్నారు-ఇండియాలోనున్న అన్నిఅల్పసంఖ్యాకసంఘములలోను ప్రత్యేకప్రాతినిధ్యమునిచ్చుటకుకొరవినారు పార్సీలసంఘమువారొక్కరేనని గాంధిమహాత్ముడుకూడ చెప్పియున్నాడు, ప్రస్తుతసమయములో ఇండియాలోని పార్సీలందరునుయీసిద్ధాంతముపద్ధతిని అనుసరించుట మిక్కిలిఅవసరము- అవస్యకతను పద్ధతినిగురించి మాత్రమేకాకుండ నైతిక కారణములవలనగూడ యిండియాలో పార్సీల భావిస్థితికి యిండియాలోని యితరజాతులవారి భావిస్థితికి అభేద్యమైనసంబంధమున్నదని మేముస్పష్టముగా తెలుసుకొనగలిగితిమి-బ్రిటిషుప్రభుత్వమువారికి భారత రాజకీయపక్షముల నాయకులకును మెంటుచేసుకొని సమాధానమునుకుదుర్చుట ముఖ్యము-కనుక ప్రభుత్వమువారు కాంగ్రెసు నాయకులనందరిని వెంటనే జైలునుండి విడుదలచేయగోరెదము''

సర్ సప్రూగారికి

అమెరికానుండి ఆహ్వానము

న్యూయార్కు: నవంబరు 30

భారతదేశమునందలి విషయములను తెలియజేయుటకై అమెరికా రావలెనని అమెరికాయందలి ఇండియా లీగువారు సర్ తేజబహద్దర్ సప్రూగారికి ఆహ్వానమంపియున్నారు-ఆలీగు అధ్యక్షులగు ఆ. భా. కాంగ్రెసు కార్యనిర్వాహకసమితిలో పూర్వము సభ్యులుగు జే-జే-సింగుగారు లీగుపక్షమున సర్-సప్రూగారికి కేబిలు ద్వారాపంపెను-ఇదునుఉద్దేశమై జే-జే-సింగుగారు [illegible]తో చెప్పిరి:-

ఆసియాలో మిత్రమండలివిజయమునకుకుట అంశమగానున్న భారతరాజకీయ ప్రతిష్టంభనము విషయమై శ్రద్ధకలదు-పరిష్కారపరిచారణకు సర్ తేజబహద్దర్ సప్రూగారు చాలా తోడ్పడగలరు-

---

భారతదేశపు మిల్లు కాగితము

గాంవంతులు ప్రభుత్వము తీసుకొనుట

కలకత్తా నవంబరు ౨౭

నేటిసాయంకాలము మాజీ అర్థశాఖమంత్రి డా॥ శ్యామప్రసాదుముఖర్జీగారి అధ్యక్షతనజరిగిన మహాసభలో భారతమిల్లులలో ఉత్పత్తియగు కాగితములో గంపెడంతలు తామే పుచ్చుకొనుటకు ప్రభుత్వంవారుగావించిన నిర్ణయమును తీవ్రముగా విమర్శింపబడెను- (అ-ప్రె.)

గోలకొండ గ్రంథాలయము

చిన్న కథలు. (మొదటి సంపుటం)

(గ్రంథకర్త శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారు, కళాభివర్ధనీ పరిషత్తు రాజమండ్రి. ప్రట ౧౮౮ వెల అరరూపాయ దొరకు చోటు గ్రంథకర్త గారివద్ద.)

ఈకాలంలో మంచిపాఠ్యగ్రంథాలు [illegible] ... శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు కథకులలో అగ్రతాంబూలం పొందగలిగినవారు. ఇందలి కథ చిన్నకథకాదు ... [illegible]

[illegible]

'విరివిండి గోపాలకశతకము'

[illegible]

అని కృష్ణునిచేత పలికించినాడు కవిగారు. భక్తి, బజారు ... [illegible]

ఈశతకమునందలి యింకను కొన్ని ప్రయోగములు గమనింపగిగినవి ఉన్నవి.

౧- అరాధింత్వీరి కెండి పట్టానరో ..
౨- పన్యరక్కిణుల్
౩- పోవశకూపచారకుల్
౪- కోడమయొక్క
౫- సభమూహ్యదయాంబుజ మధ్యవర్తి
౬- కొండి కీరిణి
౭- కరాదియ కమల్
౮- అధ్యయనప్రశస్త్యదుల్ ... [illegible]

గ్రంథకర్తలు దొరకుచోటు, "ఆంధ్ర వాఙ్మయ శేషాసమితి బూర్గంపాడు,"

...

"హైదరాబాద్ స్టేట్ డైరీ"

[illegible] పంచాంగము ... [illegible]

ఈపంచాంగము దొరకుచోటు— శ్రీరామా బుక్ డిపో బుక్ సెల్లర్సు, మార్కెటువీధి, సికిం ద్రాబాదు, (దక్కన్)

పపక్షానికిచేరని పెద్దల సభ

"ఏపక్షానికి చేరని పెద్దలమహాసభ" [illegible]

[illegible]

దేశ విభజన పనికిరాదు

ఆంగ్ల హైందవ సంఘాధ్యక్షుని ప్రకటన

[illegible]

ఆస్సాంలో అల్లరుల ఫలితములు

షిల్లాంగు నవంబరు ౨౮—

[illegible]

ఆ.ప్రె.

హర్తాల్

సూరత్, నవంబరు ౨౮

సోమవారమునాడు ఇక్కడ హర్తాలు జరిగిన ది. ప్రధాన బజారులలో అనేకములను విద్యా సంస్థలను మూసివేసియున్నవి.

[illegible]

(యు—ప్రె)

నాగపూరు బాంబుల కుట్రకేసు

నాగపూరు నవంబరు ౨౮—

[illegible]

యు.ప్రె.

[illegible]

యు—ప్రె

[illegible]

అ—ప్రె

ముగ్గురు వర్తకుల అరెస్టు

[illegible]

(అ—ప్రె)

[illegible]

మరియిద్దరు బెంగాలుమంత్రుల రాజీనామా బెదరింపులు

[illegible]

గాంధి మహాత్ముని చూడదలచిన హేతువు

సి. రాజగోపాలాచారి వివరణ

శ్రీ సి. రాజగోపాలాచారి గారు [illegible]

[illegible]

అభిప్రాయవివరణ

ఆలీజనాబ్ సర్. అమీన్ జంగ్ బహద్దర్ గారు

వాసుదేవ ఆయుర్వేదఫార్మసీ మహ దూద్‌లో ప్రతివస్తువుచాలా శుభ్రముగా వాటివాటి స్థలములలో నిర్ధారణచేసి యున్నారు. భస్మము తయారుచేయు వివిధములైన పొయ్యిలు, భట్టీలున్నవి. దీనికిఅనగాహకీంజనార్ధన్ గారికి ఎన్నివిధ ముల ధన్యవాదాలిచ్చినాకానిఅవితక్కు వనే- ఎందుకనగా వారి పెండ్లతరబడిక్రృషి మరియు చాకచక్యమువలన ఇటువం టిమంచిఫలము వెలువడినది. నాజీవిత ములో చాలావైద్యశాలలు కట్టుదిట్ట ములతో పెట్టినటువంటివి చూచినాను కానింటువంటి పెద్దదవాఖానా మంచి ఏర్పాటులోను, శుభ్రముగాను పెట్టియుం డుటచూడలేదు.

చందా వివరాలు
సంవత్సరము చందా 8 పోస్టేజీ రూపాయిలు
ఆరునెలలకు „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా
విడిప్రతిక
పాతప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 59 | *Published on every Monday and Thursday — Hyderabad Dn* | 7-12-1942

6

మనంపోరాడుచున్నది సామ్రాజ్యాలరక్షణకేనా?

లూయిఫిషరుగారి సవాలు

న్యూయార్కు— నవంబరు ౩౦—

బ్రిటిషు సామ్రాజ్యము కొరకును ఫ్రెంచి సామ్రాజ్యము కొరకును బహుశా డచ్ [హాలెండు] సామ్రాజ్యము కొరకును గూడా చర్చిల్ గారు యుద్ధము చేయుచున్నారా? ... అని విఖ్యాత రచయిత లూయిఫిషర్ గారు "మేల్కొనుము" ... అని ... పత్రికలో వ్రాసిరి ... గాంధిగారు ... యుద్ధము ... ఇండియా ... బ్రిటిషువారి భారతజాతీయ వాదులు కోరుటలేదు,

"ఇప్పుడు యుద్ధసమయములో వారు కోరునది ... ఇండియా ప్రభుత్వము ... అధికారము ... గాంధిగారు ..."

భారతదేశస్వాతంత్ర్యానికై ప్రచారము

అమెరికనుపత్రికలో విజ్ఞప్తి

న్యూయార్కు — ... పత్రికలో ఇటీవల ... భారతదేశ స్వాతంత్ర్యమును గురించి అమెరికనుప్రజలు తమ అభిప్రాయములను ... విజ్ఞప్తి ప్రకటించబడినది. అది నవంబరు ౨౭ తేదీ హిందూపత్రికలో ప్రకటితమైనది. ఆ విజ్ఞప్తి ఈక్రిందివిధముగనున్నది—

భారతదేశప్రసంగతి అమెరికావారు ... అదే! ఎందుకనగా జపానుతో యుద్ధము ... భారతదేశజనులందరును ... భారతదేశప్రజలకు జపాను ఇష్టముకాదు. వారలకు స్వాతంత్ర్యము ... వారలకు స్వాతంత్ర్యము ... జపానుతో పోరాడరు.

భారతీయులకు నమ్మకము కలిగించుటెట్లు! ... అమెరికా ... యుద్ధములో ... పోరాడియుండిరి— ...

రైలులో దోపిడిహత్య

డక్కా, నవంబరు ౨౮

... రైలుబండి ... దోచుకొని ... రూ ౧౦౦౦ ... బండినుండి ... పారిపోయిరట— [అ-ప్రె]

పాకిస్థాన్ వ్యతిరేక మహాసభ

లాహోరు, నవంబరు ౨౮

... హిందూసభ భవనములో పాకిస్థాన్ వ్యతిరేక మహాసభ ... జిల్లా మేజిస్ట్రేటు ... ఉద్దేశ్యము ...

జోధపూరు రాజ కుటుంబ వివాహ వ్యయము తగ్గింపు

జోధపూరు, నవంబరు ౨౮

... జోధపూరు సంస్థానపు ఆహాధారణ జరీదాలో ప్రకటించబడినది.

(యు-ప్రె)

[జోధపూరు సంస్థానపు ... జనసంఖ్య ... సంస్థానపు ... సంవత్సరాదాయము రూ ...]

... [రూ ...]

ఫెడరల్ కోర్టుకు క్రొత్త ప్రధాన న్యాయమూర్తి

... [ఈ ... అమెరికను ... సంఘము ...]

ముస్లింస్త్రీల కళాశాలకు

భోపాలు ప్రభువు విరాళము

లాహోరులో ... ముస్లిం స్త్రీల కళాశాల ... భోపాలు సంస్థానాధిపతి నవాబు ... రూ ...౦౦౦ల ... తెలిపిరి ...

జాగ్రత్తపడండి

హిస్టీరియా, మూర్ఛ, ... స్త్రీలకు ... పురుషులకు ...

Published ... by ... Prathapa Reddy ... A. G. ... Power Press ... Hyderabad ... G. ... Editor